VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 • విజయవాడ బుధవారం శ్రావణం 1-1880 [జూలై 23-1958] • సంచిక 123

కలకత్తాలో విద్యార్థుల ప్రదర్శనలు

ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధచర్యలకు నిరసనగా

కలకత్తా, జూలై 21

లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా, బ్రిటన్‌ల సైనిక జోక్యం పట్ల తమ ఆగ్రహాన్ని తెలియజేయడంకోసం నేడు కలకత్తాలోని విద్యార్థులంతా స్కూళ్ళు, కాలేజీలనుండి బయటికివచ్చి, అమెరికా దౌత్య కార్యాలయంవద్దకు వూరేగింపులో వెళ్ళి నిరసన ప్రదర్శనలు జరిపారు

రోమ్‌లో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలు

రోమ్, జూలై 21

జోర్డాన్‌లో బ్రిటిష్ సైనికజోక్యాన్ని ఖండిస్తూ రోమ్‌లో నేడు బ్రిటిష్ రాయబార కార్యాలయం ఎదుట, బ్రహ్మాండమైన ప్రదర్శనలు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగాయి

కృశ్చేవ్ సూచనకు డిగోల్, హామర్షెల్డ్‌ల అంగీకారం

తేదీ విషయమై యితర ప్రభుత్వాలతో సమాలోచనలకు ఫ్రాన్స్ సంసిద్ధత

అగ్రరాజ్యాలు ఒప్పుకుంటే సంతోషంతో పాల్గొంటానని హామర్షెల్డ్

ఐ రా స కార్యాలయం, జూలై 21

పశ్చిమాసియాలో ఉద్రిక్తతను తొలగించేందుకు వెంటనే శిఖరాగ్ర సమావేశం జరగాలని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనకు భిన్నంగా ఐ రా స ప్రధానకార్యదర్శి హామర్షెల్డ్ తన అంగీకారాన్ని తెలిపారు. ఫ్రెంచి ప్రధాని డిగోల్ సమ్మతినికూడా తెలుపుతూ పారిస్‌లో అధికారప్రకటన జరిగింది. భారత ప్రధాని నెహ్రూ తన సమ్మతిని ఇదివరకే తెలిపిన విషయం పాఠకులకు విదితమే.

కృశ్చేవ్ లేఖలోని ఉపోద్ఘాతము, మరకులూ ఫ్రెంచి ప్రభుత్వానికి అంగీకార యోగ్యంగాలేవని ఆ ప్రభుత్వ అధికార ప్రకటన పేర్కొన్నారు. ఉద్రిక్తతను తగ్గించడానికి తమ లేఖ ఉపయోగపడుతుందని ఆశించి ఫ్రెంచి ప్రభుత్వం కృశ్చేవ్ సూచనలను అంగీకరించలేకపోయిందని ఆ ప్రకటన తెలిపింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా పరిస్థితిపైన చర్చలు జరిగాయి.

కృశ్చేవ్ ప్రతిపాదనకు పశ్చిమ రాష్ట్రాలిచ్చే సమాధానాలను సూచించి ఫ్రెంచి ప్రభుత్వం బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలతో సమాలోచనలు జరుపుతోంది.

అవసరమైతే, శిఖరాగ్రచర్చలకు అనుకూలమైన తేదీని నిర్ణయించడానికి యితర ప్రభుత్వాలతో కలిసి కృషి చేయడానికి ఫ్రెంచి ప్రభుత్వం సిద్ధంగా వున్నదనికూడా అధికార ప్రకటనలో వుంది.

ఈ ప్రకటన పాఠాన్ని ఫ్రెంచి సమాచారశాఖ మంత్రి జేక్వెస్ పోస్టెల్ చదివారు.

"శిఖరాగ్ర సమావేశానికి ఫ్రెంచి ప్రభుత్వం ఎప్పుడూ సుముఖంగానే వుంద"ని ఆ ప్రకటనలో తెలియజేశారు.

అంతేకాక, పశ్చిమాసియా పరిస్థితిని చర్చించేందుకు అగ్రరాజ్యాధిపతులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనను సూత్రప్రాయంగా అభ్యర్థిస్తున్నామని పేర్కొన్నారు.

అయితే కృశ్చేవ్ లేఖలోని ఉపోద్ఘాతమూ, మరకులూ ఫ్రెంచి ప్రభుత్వానికి అంగీకార యోగ్యంగా లేవన్నారు.

"పశ్చిమాసియా పరిస్థితి పైన జరుగనున్న శిఖరాగ్ర సమావేశానికి సంబంధించినంతవరకూ ఫ్రెంచి ప్రభుత్వం తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని, తద్వారా ఈ సమావేశం తగు ప్రశాంత వాతావరణంలో జరగడానికి దోహదం చేస్తుందని" ఫ్రెంచి ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ ప్రకటనలో వుంది.

నేటిరాత్రి భద్రతామండలి చర్చా విశేషాలు తెలియడంతోనే జనరల్ డిగోల్ కృశ్చేవ్ లేఖకు జవాబు పంపుతారని ప్రభుత్వ ప్రకటనలో తెలిపారు.

హామర్షెల్డ్ లేఖ

సోవియట్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, భారతప్రభుత్వాధిపతులూ, ఐ రా స ప్రధానకార్యదర్శి వెంటనే సమావేశమై పశ్చిమాసియాలోని ఉద్రిక్తతను తొలగించేందుకు తక్షణ చర్యలను గురించి ఆలోచించాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చేసిన సూచనకు ఐ రా స ప్రధాన కార్యదర్శి హామర్షెల్డ్ నేడు తన అంగీకారాన్ని తెలియజేశారు.

ఈ సందర్భంలో ఐ రా స లోని సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడయిన ఆర్కాడీ సొబోలెవ్‌కు హామర్షెల్డ్ ఇలా జవాబు రాశారు.

"శిఖరాగ్ర సమావేశం జరపడం సరియైన నిర్ణయం చేయకలసినదని కృశ్చేవ్ తన ప్రతిపాదనను పంపిన నాలుగురోజుల ప్రభుత్వాధిపతులది

"ఐ రా స ప్రధాన కార్యదర్శిని కలుపుకొని, ఆ ప్రతిపాదనలో తెలిపిన ప్రకారం సమావేశం జరపడానికి ఆ ప్రభుత్వాధిపతులు అంగీకరిస్తే, అందులో పాల్గొనడానికి సంతోషంతో అంగీకరిస్తాను. ఇది నా హక్కులకూ, బాధ్యతలకూ, అనుగుణంగానే వున్నదని నమ్ముతున్నాను."

ఈ శిఖరాగ్ర సమావేశంలోనే వివాదాస్పదాలను భద్రతామండలికి నివేదించాలని కృశ్చేవ్ ప్రతిపాదనలోఉన్న అంశాన్ని తాను గమనించానని హామర్షెల్డ్ పేర్కొన్నారు.

"ఉన్నతస్థాయిలో సమావేశం జరిగే సందర్భంలో, దానికి సమాధానాలు విషయంలోనూ, దాని నిర్వహణ విషయంలోనూ, ఐ రా స ప్రధాన కార్యదర్శి తనకు ఆదరణలో గుర్తించాలని నేను భావిస్తున్నాను"నని తమకూ ఆయన వ్రాశారు.

"శిఖరాగ్ర సమావేశం జరపడం

పశ్చిమాసియాలో రెక్కలుకట్టుకు వాలడానికి రష్యన్ వాలంటీర్లు

సర్వసిద్ధంగావున్నారని నాజర్‌కు కృశ్చేవ్ చెప్పినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం

న్యూయార్క్, జూలై 21

నాజర్ కోరిన సందర్భంలో రెక్కలు కట్టుకొని పశ్చిమాసియాలో వాలడానికి సోవియట్ వాలంటీర్లు విమానాశ్రయాల్లో సిద్ధంగా వున్నారని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నాజర్‌తో చెప్పినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఒక వార్త ప్రకటించింది.

ఆ పత్రిక వైరో విలేఖరి ఈ వార్త పంపించారు.

నాజర్ తెచ్చిన మోస్కోకు వెళ్ళి నప్పుడు కృశ్చేవ్ ఆయనతో ఈమాట చెప్పారని ఈజిప్టువర్గాల ద్వారా తెలియవస్తున్నట్లు కూడా ఆ విలేఖరి పేర్కొన్నారు.

పశ్చిమరాజ్యాలవారు జాడికిమాలి సోవియట్ జోక్యగల సమయం ఏమిటని నాజర్ అడిగినట్లు దానికి కృశ్చేవ్ ఈ సమాధానం ఇచ్చినట్లు న్యూయార్క్ టైమ్సు పత్రిక వ్రాసింది.

ఆటంబాంబులను ప్రయోగించగల నాలుగంగుళాల హావిట్జర్ శతఘ్నులు ఎనిమిది దిగుమతి అయ్యాయని అమెరికా నావికాదళ ప్రతినిధి ఒకరు తెల్లడించారు.

ప్రస్తుతం లెబనాన్‌లో 9,200 మంది అమెరికన్ సైనికులున్నారు. ఇందులో 6,100 మంది నావికాదళానికి చెందినవారు. మిగిలిన వారిలో గాలి గుమ్మటం సైనికులు, విమాన దళంవారు వున్నారు. వీరివద్ద 105 మిల్లిమీటర్ శతఘ్నులున్నాయి.

నావికాదళంలో పేయి మందిని నాలుగ్గోటే తిరిగి పంపించి ఏక్షణానైనా ఎక్కడికైనా హుటాహుటినటి ప్రయాణం అవడానికి సిద్ధంగా వుండవలసిందని వుత్తర్వులిచ్చారు.

వీరుటో అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద పొయ్యాలో దాచిన ఒక బాంబు ప్రేలి ఒక నావికుడికి గాయాలు తగిలాయి. అతడిని చికిత్స కోసం విమానంలో యూరప్‌కి పంపారు.

కోకాకోలా పీసాలో దాచిన ఒక బాంబుప్రేలి నిన్న మరొక నావికుడు గాయపడ్డాడు.

లెబనాన్ విప్లవకారులు కాల్పులు జేయడంవల్ల ఒక అమెరికా విమానం పూర్తిగా ధ్వంసమయింది. దీనితో ఇంతవరకు పాడైన అమెరికా విమానాల సంఖ్య అరవయి

ఢిల్లీలో 20 దుక్కిల వర్షం

ప్రమాదాల వలన 14 మంది మృతి

న్యూఢిల్లీ, జూలై 21

భారత రాజధాని ఢిల్లీలో ఇంతకు ముందెన్నడూ ఎరుగనంతగా వర్షం నేడు కురిసింది. 24 గంటల్లోనూ 20 దుక్కులకుపైగా వర్షం పడింది.

నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీటిలో మునిగిపోయాయి. రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. రెండు రోడ్డు మార్గాలుకూడా బంద్ అయినట్లు రైల్లు, విమానాలు రద్దయ్యాయి.

ఈ విపరీతమైన వర్షంకారణంగా ఇంట్లోనూ, ఆఫీసుల్లో విద్యుచ్ఛక్తి ప్రమాదాలు జరిగి మొత్తంమీద 14 మంది చనిపోయారు. వారిలో నీటమునిగి ప్రాణాలు కోల్పోయినవారు కూడావున్నారు.

ఒక ఇల్లు కూలినందున తల్లి, తండ్రి, ఇద్దరు పిల్లలూ చనిపోయారు.

నీటమునిగి పోతున్న ఒక బాలుని రక్షించడానికి ప్రయత్నించి ఒకరు చనిపోయారు. విద్యుత్ షాక్ కలవ చనిపోయినవారు ఇద్దరున్నారు.

ఢిల్లీ మేయర్ శ్రీమతి అరుణ ఆసఫాలీ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ ఈ విపరీతమైన వర్షం కలవ ఏర్పడిన పరిస్థితినుండి రాజధానిని కాపాడేందుకు ప్రధాన మంత్రి, రక్షణమంత్రి సహాయాన్ని కోరామనీ, పూర్తిగా తోడ్పడగలమని వారు కాస్త్రవరం చేశారని తెలిపారు.

లెబనాన్‌లో అణ్వాస్త్రాలు

వీరుటో, జూలై 21

లెబనాన్‌లోవున్న అమెరికా సేనలన్నీకూడా అణ్వాయుధాలను ప్రయోగింపదగిన స్థితిలోనే వున్నాయని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

అమెరికా సేనాని అడ్మిరల్ హోలోవే తరపున తెలుపబడిన ఒక ప్రకటనలో "లెబనాన్‌లోగల పదాతి, విమానదళాలతోసహా అందరు సైనికులకూ అణ్వాయుధ ప్రయోగసామర్థ్యం వుంది" అని పేర్కొన్నారు.

అమెరికా సేనలతక్షణ ఉపసంహరణ

అవసరమని భద్రతా సమితిలో హామర్షెల్డ్ ఉద్ఘాటన

ఐ రా స, జూలై 22

లెబనాన్‌కి ఐ రా స సేనను పంపాలనే సూచనను ఐ రా స కార్యదర్శి హామర్షెల్డ్ నేడు తిరస్కరించారు. అక్కడనుంచి అమెరికా సేనలను వెంటనే ఉపసంహరించాలని ఆయన ప్రకటించారు.

లెబనాన్‌కి పంపిన ఐ రా స పరిశీలక బృందం సంఖ్యను ఎక్కువ చేయాలని జపాన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చించడంకోసం భద్రతామండలి సమావేశమైంది. ఆ సమావేశంలో హామర్షెల్డ్ ప్రసంగిస్తూ ఐ రా స సేన ఏపని చేయగలుగుతుందో ఇప్పటున్న పరిశీలకబృందం కూడా ఆ పనినే అంత సంతృప్తికరంగానూ నిర్వహించగలుగుతుందని అన్నారు.

జపాను తీర్మానాన్ని సభవారు ఆమోదించినట్లయితే లెబనాన్‌లోని పరిశీలక బృందాన్ని నిలుపుజేసి వెంటనే రావడానికి ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు.

జపాను తీర్మానంలో పేర్కొన్నట్లు ఈ పరిశీలక బృందం సంఖ్యను పెంచితే కూడా ఐ రా స కార్యకలాపాలను తగినవిధంగా నిర్వహించలేరనడంలో సందేహం లేదన్నారు.

వీన్ని అన్నిసంఘాలవారు గుర్తించగలరని లెబనాన్‌నుంచి అమెరికా త్వరలోనే తన సేనలను ఉపసంహరించగలదని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పరిశీలకుల సంఖ్యను 200 కు పెంచాలనీ, ఆ తర్వాత విమాన పర్యవేక్షణకు తగు ఏర్పాట్లు చేయాలనీ పరిశీలక బృందంవారు తమ నివేదికలో సూచించారు. ఈ సూచనను కూడా అంగీకరిస్తున్నానని హామర్షెల్డ్ ప్రకటించారు.

"ఈ నిర్ణయాలను సాధ్యమైనంత త్వరగా అమలుజరపడమే నా అభిమతం. ఈ విషయంలో అప్పుడే కొన్ని ప్రాథమిక చర్యలనుకూడా తీసుకున్నాం.

"ఇకముందు కూడా అవసరమని తోచిన చర్యలను నా అధికారానికి లోబడివున్న మేరకు నేను తీసుకుంటాను" అని హామర్షెల్డ్ అన్నారు.

అంతకుముందు సమితి అధ్యక్షుడు చార్టరు అల్ ఫాన్సో ఆదుకు ప్రసంగిస్తూ జపాను రాజీ తీర్మానాన్ని తర్వాత కొద్దిగా సవరించి సభ్యులందరికీ పంపుతామన్నారు.

ప్రత్యేక జనరల్ అసెంబ్లీని సమావేశపరచాలని అమెరికా రష్యాలు ప్రతిపాదించిన రెండు తీర్మానాలు కూడా సమితిముందున్నాయి.

ప్రశాంతంగా మీమీ పనులు నిర్వర్తించండి

ప్రజలకు కొత్త ఇరాకీ ప్రభుత్వ విజ్ఞప్తి

బాగ్దాద్, జూలై 21

ప్రధానిప్రాయం ముఖ్యమైంది కనుక ఇక ప్రజలు ప్రశాంతంగా తమ తమ పనుల్లో నిమగ్నం కావాలని కొత్త ఇరాకీ ప్రభుత్వం నేడు విజ్ఞప్తిచేసింది.

శ్రీకృష్ణస్వామి ముదిరాజు

హైద్రాబాదు కొత్తమేయరు

హైద్రాబాదు, జూలై 21

హైద్రాబాదు కొత్తమేయరుగా శ్రీకృష్ణస్వామి ముదిరాజుగారు ఎన్నికయ్యారు. ఈయన ఇంతకు పరకు డిప్యూటీ మేయరుగా వుండేవారు.

గులాంమహ్మద్‌ఖాన్‌లోధి (కాం) డిప్యూటీ మేయరుగా ఎన్నికయ్యారు. ఎన్నికకు ముందు బహిరంగసంఘం, మరికొందరు స్వతంత్ర సభ్యులూ వాకౌట్ చేశారు.

పార్లమెంటు సమావేశం

ప్రధాని నెహ్రూ ప్రకటన

బొంబాయి, జూలై 21

పశ్చిమాసియా పరిస్థితిని సూచించడానికి అనుకున్న కాలానికన్నా ముందుగానే పార్లమెంటును సమావేశ పర్చబోతుండు, పశ్చిమాసియాల్లోనూ రానున్న పరిణామాల్ని పరిశీలించడం ఎంతైనా మంచిదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ తెలిపారు.

కైరోలో అతిముఖ్యమైన సైనిక విషయాలపై చర్చ

నాజర్ అధ్యక్షతను ఐక్య అరబ్ రిపబ్లిక్ సైన్యాధిపతుల సమావేశం

కైరో, జూలై 21

ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ యుగోస్లావియా, రష్యా, సిరియాలలో పర్యటించిన మీదట నేడిక్కడకు చేరారు. తన్చిన వెంటనే మంత్రివర్గ సమావేశం జరిగింది. నాజర్ కైరో చేరినవార్త నగరంలో తెలియగానే 'నాజర్ వర్ధిల్లాలి' "ఇరాక్ రిపబ్లిక్ వర్ధిల్లాలి!" అనే నినాదాలతో ప్రజలు నగర వీధులలో ప్రదర్శనలు జరిపారు.

మంత్రివర్గ సభ్యులతో సమావేశం జరిపిన అనంతరం అధ్యక్షుడు నాజర్ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాన సేనాని, ఉపాధ్యక్షులను కలుసుకున్నారు.

గత కొద్ది గంటలలోగా ఐక్య అరబ్ రిపబ్లిక్ సైనిక కార్యాలయంలో అతిముఖ్యమైన సైనిక విషయాలు చర్చించేందుకు సమావేశానికి సైన్యాధిపతులందరూ హాజరయ్యారని 'అల్ అహ్రామ్' పత్రిక ప్రకటించింది.

ఈజిప్టు విద్యార్థుల వార్షికోత్సవం సందర్భంలో రేపురాత్రి జరగనున్న ఒక పెద్ద బహిరంగసభలో నాజర్ చాలా రాజకీయ ప్రాముఖ్యంగల ప్రసంగం చేస్తారు.

మీరుట్‌కు మరికొన్ని అమెరికన్ దళాలు

వీరుటో, జూలై 20

లెబనాన్‌లోకి రోజురోజుకీ మరిన్ని అమెరికన్ సేనలు దిగుతున్నాయని వార్తలు తెలియజేస్తున్నాయి. నేడు వీరుట్‌లోకి 1400 మంది అమెరికన్ సైనికులను ఉత్కళ్ళుకి దించారు.

కొత్తగా వైమానికులు, తగినన్ని ఆయుధపరికరాల్ని అమెరికా సైనిక దళాలు సరఫరా చేస్తున్నట్లు కూడా వార్తలు

విదేశీ సేనల కేంద్రీకరణ

కువాయత్ అనంగీకారం

కైరో, జూలై 21

కువాయత్‌లో విదేశ సైన్యాలను కేంద్రీకరించడానికి తాము ఏమాత్రం అంగీకరించమని రాజు సులాసంఘాధ్యక్షుడు మహమ్మద్ సుల్తాన్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.



విళంబినామ సంవత్సర
ఆంధ్ర మాస
అధిక శ్రావణమాసం
శుద్ధ సప్తమి ఉ॥ 10-39
చిత్త రా 9-29

విశాలాంధ్ర

బుధవారం 23-7-58
శకమాస శ్రావణం 1-1880

శిఖరాగ్ర సమావేశం

"మానవజాతి చరిత్రలో ఒక మహా విషమ పరిస్థితిలో నేడు మనం వున్నామని మీ లేఖలో వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

"శాంతి రక్షణ కోసం శిఖరాగ్ర సమావేశం జరిగేందుకు సంతోషంగా మేము అవసరమైన సేవ చేయడానికి సిద్ధంగా వున్నాం" అంటూ భారత ప్రధాన మంత్రి సోవియట్ ప్రధాన మంత్రికి వెనువెంటనే సమాధానం యిచ్చారు లెబనాన్ నుంచి అమెరికన్ సేనలను జోర్డాన్ నుంచి బ్రిటిష్ సేనలను ఉపసంహరించుకోవాలని ఆయా ప్రభుత్వాలను కోరాయి గూడా ప్రధాన మంత్రి వెల్లడించారు ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని వారు కోరిన వెంటనే గుర్తించగలమని కూడా భారత ప్రభుత్వం విశదం చేసింది

శిఖరాగ్ర సమావేశం విషయమై సోవియట్ ప్రభుత్వం సూచనను భారత ప్రభుత్వం వెంటనే అమోదించింది. పశ్చిమాసియాలో జరుగుతున్న దుర్గామణుల వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరిని వెల్లడించింది ఈ వైఖరిని హర్షిస్తున్నాం భారత ప్రజానీకం అంతా యిందుకు హర్షామోదాలు నిస్సందేహంగా తెలుపుతారని ఆశిస్తున్నాం

శిఖరాగ్రసమావేశసూచనకు ఫ్రెంచి ప్రభుత్వమూ స్థూలంగా తన ఆమోదాన్ని తెలిపింది కెనడా ప్రధాన మంత్రి తన సుముఖతను వెల్లడించారు విశ్వరాజ్య సమితి కార్యదర్శి హామర్ షోల్డ్ కూడా కృశ్చేవ్ ప్రతిపాదనను అంగీకరించారు బ్రిటన్‌లో పత్రికలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షం యీ సూచనను అమోదించాలని పట్టిడి చేస్తున్నాయి కెనీవాలో సమావేశాలకు తగు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధమేనని స్విట్జర్లాండు ప్రభుత్వం తెలియజేసింది

అయినా అమెరికా ప్రభుత్వమూ దాన్ను సరించి బ్రిటిష్ ప్రభుత్వమూ కాలహరణానికి కారణాలు వెతుకుతున్నాయి విశ్వరాజ్య సమితిని భద్రతా సంఘాన్నీ పదిలపరిచేందుగా ఆలోచించడం మంచిదిగాదనే సందేహం వారి నిస్పృహ కనిపిస్తున్నదట! పశ్చిమ రాజ్యాలను, ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలనూ అమెరికా సంప్రదించాలట! కాని మన్నెల్తు దేశాలను బ్రిటన్ సంప్రదించాలట! విశ్వరాజ్య సమితి పట్ల సంప్రదింపుల పట్ల యీ సామ్రాజ్యవాదుల కెంత గౌరవం!

భద్రతా సంఘం ముందు నిర్దుష్టమైన పరిష్కారి సూచనను పెట్టేందుకే శిఖరాగ్ర సమావేశాన్ని కోరుతున్నానని క్రుశ్చేవ్ బెర్లిన్ పోరాటపక్షపు వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు ఆ సమస్యపై సందేహానికి తావు లేదు

విశ్వరాజ్య సమితి పరిశీలక బృందం నివేదికనూ, హామర్ షెల్డు అభిప్రాయాన్నీ కాలదన్ని లెబనాన్‌లో సేనలను ప్రవేశపెట్టిన అమెరికాకు పరిష్కార మార్గాన్వేషణ పచ్చేసరికి సమితి ఎందుకు అవసరం అయింది? సైన్యాలను తరలించేరోజున ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలతో అక్కరబట్టని సంప్రదింపులు ఈనాడెందుకు అవసరం అయ్యాయి? జోర్డాన్‌లో ప్రవేశిస్తున్న రోజున బ్రిటిష్ ప్రధానమంత్రికి గుర్తుకు రాని కామన్‌వెల్తు రాజ్యాలు యిప్పుడెందుకు గుర్తుకు వస్తున్నాయి?

ఇదంతా కపటనాటకం. ఏదో ఒక రూపంలో భద్రతా సంఘంచేత తాముచేసిన పనిని పరోక్షంగా అమోదింపచేయించాలని అంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు పెనుగులాడుతున్నారు విశ్వరాజ్య సమితి తరఫున సైన్యాలు పచ్చి ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా పరాయి వారు జోక్యం కలుగజేసుకోకుండా లెబనాన్ జోర్డాన్ ప్రభుత్వాలను కాపాడాలనే రూపంలో జపాన్ చేత ఒక తీర్మానాన్ని ప్రతిపాదింప జేశారు

ఆ రూపంలో తమ పని నెరవేరుతుందని భావిస్తున్నారు సమితి సేనల్లో భాగంగా తమ సేనలూ అక్కడ వుండవచ్చు ఇటువంటి 'సదుద్దేశ్య'ంతోనే తమ సేనలు ముందుగా ప్రవేశించినట్లు కోక్ అమోదాన్ని పొందవచ్చు ఇదీ వారి కుతంత్రం అందుకే శిఖరాగ్ర సమావేశానికీ, విశ్వరాజ్యసమితికీ పోటీ వున్నట్లు సృష్టిస్తున్నారు

శిఖరాగ్ర సమావేశంలో నూటిగా సమస్యను చర్చించడానికి అమెరికా, బ్రిటన్‌లు టలాయిస్తున్నాయి ఈ కుటిల ప్రయత్నాలను ప్రపంచ ప్రజానీకం సహించజాలదు

పశ్చిమాసియాను యిప్పటికే యుద్ధశిబిరంగా సామ్రాజ్యవాదులు తయారు చేశారు పరియామీద కత్తి ఝుళిపించిన రోజున అమెరికన్ నావికాదళం మధ్యధరా సముద్రంలో ప్రవేశించింది లెబనాన్ ప్రజల క్రోధానికి గురి కానున్న చామూన్ ప్రభుత్వాన్ని రక్షించేటట్ అ నావికాదళం యిప్పుడు లెబనాన్‌ను ఆక్రమించింది టర్కీలోనూ అమెరికన్ సేనలు ప్రవేశించాయి రెండు సంవత్సరాలనాడు జోర్డాన్ ప్రజల కాకడికి తట్టుకోలేక ఉపసంహరించుకున్న సేనలను బ్రిటన్ మళ్ళీ జోర్డాన్‌లో దింపింది దేశంలో 'నా' అనే దిక్కు లేకుండా పడున్న హుస్సేన్ రాజు ఆహ్వానంపై బలులా అమెరికా సేనలు గూడా అక్కడికి తరలాయేనో తమ దేశ ప్రజలలో ఇదివరకే అప్రతిష్టపాలైన రాజీనామా ప్రభుత్వాలను రక్షించేపేరిట అరబ్ జాతీయోద్యమాలను అణచడానికి సామ్రాజ్యవాదులు అక్కడ సైనిక శిబిరాన్ని తయారు చేశారు

పశ్చిమాసియాలో తమ సేనలు అణ్వస్త్రాలతో సహా దిగుతున్నట్లు సామ్రాజ్యవాదులు ప్రకటిస్తున్నారు ఇదివరకే అమూరపేలో బోయింగ్ నరమేధపు అణుబాంబులను చేతబట్టి సామ్రాజ్యవాదపైమానికులు గస్తీలు తిరుగుతున్నారు ఉత్తర అట్లాంటిక్ కూటమి సేనలకు అణ్వస్త్రాలను సరఫరా చేస్తున్నారు ఇప్పుడు పశ్చిమాసియా సరిహద్దుల్లోగూడా అణ్వస్త్ర సేనలను సన్నద్ధం చేస్తున్నారు

రష్యా యిందరా చూస్తూ కూర్చోవడం అసంభవం ప్రపంచంలో ఉద్రిక్త వాతావరణం మరింత పెరిగి ఏక్షణాన్నయినా మహాయుద్ధానికి నెట్టవచ్చు పైమున్న పత్రిక వ్రాసినట్లు సైన్యాలను దించడం తేలికే కాని వెనక్కు మళ్ళించడం కష్టం కృశ్చేవ్ చెప్పినట్లు చిన్న చిచ్చు ముట్టించినా అది కారుచిచ్చుగా ప్రపంచాన్నే వరిస్తుంది కనుక శాంతి కాముకులైన ప్రజానీకం తమ ప్రభుత్వాలు సాగుతున్నా మహాప్రళయం తప్పినట్లు భావించాలం

పశ్చిమాసియా సమస్యపై శిఖరాగ్ర సమావేశం జరిగితే తాత్కాలికంగా సైనికపరిష్కారమార్గం కుదరవచ్చు కొత్తగా సమస్యలో అటువంటి పరిష్కారం ఇదివరిందే యియత్నాం విషయంలో ఎందుకు కుదుర్చుకోరాదు!

కనుక శిఖరాగ్ర సమావేశానికి వెంటనే అమోదించాలని ప్రపంచ ప్రజలు పట్టుబట్టాలి అందుకుగాను నెహ్రూ ప్రభుత్వం చేసే కృషికి భారతప్రజానీకం అంతా అండగా నిలబడుతుందని ఆశిస్తున్నాం ఆసియా-ఆఫ్రికా ప్రజానీకాన్నీ రాజ్యాలనూ ఐక్యంచేసేమరొక బాండుంగు సమావేశాన్నేర్పరచేందుకుగూడా భారత ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాం

బూటకపు భూసంస్కరణల బిల్లును ఐక్యంగా ఎదిరించండి

శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 22

ఆంధ్రలోని పేదప్రజలకు అదనంగా ఏలాభం కల్గించకపోగా, తెలంగాణా ప్రజలలోగడ సాధించుకున్న విజయాలను కూడా వమ్ముచేయ జూస్తున్న ఆంధ్ర ప్రభుత్వ భూసంస్కరణల బిల్లును వ్యతిరేకిస్తూ ఆంధ్రలోని అభ్యుదయవాదులందరూ ఐక్య ఆందోళన చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు ప్రకటన చేశారు

జారీ ప్రకటనలో ఇలా అన్నారు వ్యవసాయ సంస్కరణల చిత్తు చట్టాన్ని ఎట్టకేలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది రు 10,800 ఫలసాయాన్ని లేక 5,400 నికరాదాయాన్ని గరిష్ట పరిమితిగా నిర్ణయించడం, గరిష్ట పరిమితిలో మూడవ వంతు భూమిని పచ్చిగలయగ్గుక్రింద అదనంగా పదలిపెట్టడం, కతంలో భూస్వాములుచేసిన అన్యాక్రాంతాల తీసుకు ఎత్తకపోవడమేగాక బిల్లు ప్రకటించిన తేదీనుండయినా అన్యాక్రాంతాలను నిషేధించక పోవడం వెంటనైన చిత్తుచట్టంలోనిసంతాలను చూస్తే, ఆంధ్ర ప్రదేశ్‌లో కొత్తగా చలాయిస్తూన్న కాంగ్రెసు మంత్రివర్గానికి పేదప్రజలకు భూములు ఇవ్వాలని ఏకోశాన లేనట్లు స్పష్టపడుతూ ఉంది. రెవిన్యూ మంత్రి కాకా వెంకటరావుగారు ఈ చట్టం వల్ల పంచకానికి పెద్దగా భూమి మిగలదని, రాష్ట్రం కొత్తదనాన ఒక లక్ష యకరాలు మిగిలితే గొప్పనని, పత్రికా విలేఖరులతో దాపరికం లేకుండా చెప్పినందుకు వారు అభినందనీయులు

ఈ చిత్తు చట్టం ప్రకారం భూమి పేదప్రజలకు పెందలకోడదు కేగాని, తెలంగాణాలో కైతులు, వ్యవసాయ కూలీలు తమ రక్తం పిలిండి సంపాదించుకున్న భూములనాడ గుండ భూస్వాములకు అప్పగించడం జరుగుతుంది 1950 లో చట్టరూపం ధరించిన హైదరాబాదు వ్యవసాయచట్టం ప్రకారం 7,250 ఫలసాయంలేక రు 5600 నికరాదాయం గరిష్ట పరిమితిగా నిర్ణయించబడితే, ఈ చిత్తుచట్టం ప్రకారం ఈ పరిమితి రు 10,800 ఫలసాయం లేక 5,400 నికరాదాయం వరకు పెరుగుతుంది. ఈ రకమైన పొజిషనం కాంగ్రెసు మంత్రివర్గం చేతనగలిగిందంటే ప్రజలఎడల ఈ మంత్రివర్గానికి ఏ మాత్రం గౌరవం గాని లక్ష్యంగాని లేదని స్పష్టపడుతూ ఉంది.

ప్రజాశాత్రు సూచనలకు విరుద్ధం

అంతేగాక భారత పార్లమెంటు ఆమోదించిన కేంద్ర పంచవర్ష ప్రణాళికలో రు 4,800 ఫలసాయం గాని, రు 5600 నికరాదాయంగాని గరిష్ట పరిమితిగా ఉంచాలని చెప్పబడింది ఈ ప్రణాళికను రద్దుచేయడంలోనూ పార్లమెంటుకే అవమానం చేయడంలోనూ ప్రధానమంత్రి పదవిని చేపట్టిన భారత ప్రధాని పండిత్ నెహ్రూ కేంద్ర మంత్రి వర్గం, ఈ చిత్తు చట్టానికి రాష్ట్రపతికి ఎలా ఆమోదం ఇప్పించారో ఊహించడం భారతదేశంలో పోషలిస్టుసమాజం ఏర్పడికి ఆర్థిక సంబంధమైన వ్యాఖ్యానాలను తొలగించి భారత ప్రజల సర్వ సౌభాగ్యాలతో కులకూలాలని నెహ్రూ పండితులు పగటి పగటి చేసే ఉపదేశాలకు విలువ ఏమిటుంది?

ఇక కాంగ్రెసు మంత్రివర్గం తలపెట్టిన వ్యవసాయ సంస్కరణలచట్టం వల్ల పేద ప్రజలకు అదనంగా భూమి రాకపోగా, తెలంగాణా కైతాంగం స్థానికరణ పాలించుకున్న భూములకాడ ఊడిపోతుందని తేలిపోయింది ఆంధ్ర ప్రదేశ్‌లోని కైతులు కూలీలు పాలకులు, కాంగ్రెసు మంత్రివర్గం ఈ అభివృద్ధినిరోధకధోరణిని, ముఖ్యంగా తెలంగాణా కైతులకు కూలీలకు చేసిన ద్రోహాన్ని ఎదుర్కోవాలిసి ఉంది ఆంధ్రదేశ అభ్యుదయాన్ని కాంక్షించే పార్టీలు సంస్థలు వ్యక్తులు అందరూ కూలీలు కైతులు పాలించే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి స్థిరమైన పునాదినివేయవలసి ఉంది

అందరికీ ఆమోద యోగ్యమైన ఈ కింది కోర్కెలకోసం ఐక్యాందోళన చేయాలని కోరుతున్నాం

1 పంచవర్ష ప్రణాళికలో అమోదించబడిన ప్రకారం రు 4,800 ఫలసాయంలేక రు 5,600 నికరాదాయం గరిష్ట పరిమితిగా ఉంచాలి.

2. పచ్చిగలయగ్గు చేయడంలో అదనంగా భూమిని కేటాయించకూడదు

3. ఈ చట్టంక్రింద ఇవ్వబడే తెలంగాణా కూలీలు కైతులు సాధించుకున్న హక్కులకు భంగం కలగకూడదు

4. చట్టం కన్నుంచి కేంద్ర ప్రభుత్వానికి చెందిన అన్యాక్రాంతాలను తక్షణమే చిత్తుచట్టం ప్రకటించి స్వాధీనపరచుకోవాలి అన్యాక్రాంతాలను తక్షణం నిషేధించాలి

కొడవటంటిలో జరగిన ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం భూసంస్కరణలమీద రాష్ట్ర వ్యాప్తిత ఆందోళన చేయాలని పార్టీ యూనిట్లను కోరింది ప్రదేశ్ కమిటీ ఆదేశాను సారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాస్థాయి సభలు పెట్టి ఆందోళన చేయాలని పార్టీ యూనిట్లను కోరుతున్నాం

"కరిమ్రింగిన వెలగపండు"

ఆంధ్ర భూసంస్కరణలపై శ్రీ సందూరి ప్రసాదరావు గారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 20

ఆంధ్రప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణబిల్లు తీసుకున్న వెలగకాయలా వుందని అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ సందూరి ప్రసాదరావుగారు వ్యాఖ్యానించారు

ఇది తలక్రిందుల సంస్కరణలకు కమతాలకు పెట్టిన పరిమితి మరీ హెచ్చుగా వుందనీ అయన అన్నారు పైగా ఈ పరిమితి తెలంగాణాకు కూడా వర్తించడం దవడంబల్లి అక్కడి ఇప్పటికున్న గరిష్టపరిమితి రెట్టింపు కాగలదనీ, ఇదిచాలా దారుణమనీ పేర్కొన్నారు ఎన్నివిధాల చూసినా ఇది భూస్వాములకు రక్షణకల్పిస్తూనే కనిపిస్తున్నదనీ భూసంస్కరణల బిల్లులాగ కనిపించడంలేదన్నారు భూములు అన్యాక్రాంతాలు చెల్లనేరవని ప్రణాళికా సంఘం స్పష్టంగా చెప్పినప్పటికీ వాటిని కొన్ని సరకులకు లోబడి చెల్లేట్లు చూస్తామని రెవిన్యూమంత్రి చేసిన ప్రకటన చాలా దారుణంగా వుందన్నారు (ని వి)

గుంటూరుజిల్లా పోషలిస్టు పార్టీ కార్యదర్శి విమర్శ

గుంటూరు, జూలై 20

ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన భూసంస్కరణలబిల్లు అసలు అన్యాయానికి పూర్తి విరుద్ధంగా వుందని గుంటూరు జిల్లా పోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వరరావుగారు ఒక ప్రకటన చేశారు.

కీలకం నిర్ణయంలో ప్రభుత్వం అవలంబించిన వైఖరి కైతాంగానికి ఎలా నష్టకరమో అయన విపులంగా ఆ ప్రకటనలో వివరించారు

భూసంస్కరణల అన్యాయత విరుద్ధంగా కర్షకులకు రెండెట్టి ఊరు కూడా కలుగకపోయని ఈ బిల్లు తరుగుదలచేసి భూస్వామ్యవర్గపు మన్నలను పొందడంలో సఫలం అవుతుందని అయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడలో "చెంచులక్ష్మి" చిత్ర శత దినోత్సవం

విజయవాడ, జూలై 22

"కళా పోషణలో కాటు పెద్ద పెద్ద విరాళాలిచ్చి విద్యాసంస్థలకు సహాయం చేసిన శ్రీమతి అంజలీదేవి, శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగార్ల తెలుగు ఉదారతను నేను శ్లాఘిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు సుబ్బరాజుగారు బి ఎ ఎస్ ప్రొడక్షన్స్‌వారి 'చెంచులక్ష్మి' చిత్ర శతదినోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ చేసిన ఉపన్యాసం అన్నారు

చెంచులక్ష్మి శతదినోత్సవాలు విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ, గుంటూరు పట్టణాలలో ఈ వారంలో జరిగాయి నేడు మూడవ సినిమా హాలులో ఈ చిత్ర శతదినోత్సవం జరిగింది శ్రీ సుబ్బరాజుగారు చెంచులక్ష్మి చిత్రంలో ప్రధాన పాత్రధారి 'బాబ్జీ'ని ప్రత్యేకంగా అభినందించారు తుళత దినోత్సవాన్ని శ్రీ బి వి రమణేశ్వరరావుగారు ప్రారంభించారు

ఈ చిత్ర శత దినోత్సవంలో శ్రీయుతులు నాగేశ్వరరావు, ఎన్ బి రంగారావు, కేలంగి వెంకట్రామయ్య, ఎవి సుబ్బారావు, సుబ్బుడి వెంకటేశ్వరరావు, వంగర వెంకటసుబ్బయ్య, శ్రీమతులు అంజలీదేవి, సంధ్య, అంగముత్తు వెంకటలైన నటీనటులు, కళులు సదాశివబ్రహ్మం, ఆంధ్ర, కొమరాజు గారలు, సాంకేతిక నిపుణులు శ్రీ టి వి శర్మ, బి ఎ. శర్మ, జాలి, అసిస్టెంటు డైరెక్టరు కటుంబరావు, ఎడిటరు మార్తాండ్ వెంకటలక్ష్మణరావు పాల్గొన్నారు

ప్రథమంలో చిత్రనిర్మాత, దర్శకులూ అయిన శ్రీ బి ఏ సుబ్బారావుగారు ప్రసంగిస్తూ తమకు ఆర్థిక సహాయం చేసిన నవయుగ ఫిలింసు వారికి, తమ కోరికవెంటనే నెరవేర్చిన సదాశివ బ్రహ్మంగారికి, జయప్రదంగా తమ పాత్రలు నిర్వహించిన నటీనటులకూ అభినందించారు.

చెంచులక్ష్మి ప్రదర్శకులయిన మూవీటోన్ సినిమా (ప్రైవేటు) లిమిటెడ్ శ్రీ నిజాంపురావుగారు నిర్మాత, డిస్ట్రిబ్యూటరులైన నవయుగ ఫిలింసువారు ఫిలింసువారికి తమ బహుమతులను ఇచ్చారు నవయుగ ఫిలింసువారు ప్రదర్శకులైన మూవీటోన్ సినిమావారికీ, నిర్మాతకూ, ఇతర నటీ నటులకు రజత ఆభరణాలు నమూనాలను బహుమతిగా ఇచ్చారు నిర్మాతలైన శ్రీ బి ఏ ఎస్ వారు డిస్ట్రిబ్యూటర్లకూ నటీ నటులకూ, సాంకేతిక నిపుణులకు తమ తిన్నాంపీట్లను బహూకరించారు ఈ బహుమతులను శ్రీమతి గోకరాజు సుందర్శనమ్మగారు పంచారు

శ్రీమతి అంజలీదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాలనుంచీ తమను అభిమానిస్తున్న సినిమా ప్రేక్షకులకు కృతజ్ఞత తెల్పారు తనకు మొదటిసారిగా జాయిగా పాత్రను కల్పించారు పెళ్లి చూపులు చిత్రంలో ఇచ్చింది బాబు ఏ పుణ్యానికో నేనని, ఇప్పుడు తిరిగి చెంచులక్ష్మి చిత్రంలో ప్రధాన పాత్రనుఇచ్చారని, రెండు చిత్రాలూ శతదినోత్సవాలు చేసుకున్నవని అయన తన కృతజ్ఞతలు తెల్పారు శ్రీమతిసంధ్యఇంగ్లీషులోనూ, శ్రీమతి అంగముత్తు తమిళంలోను జవాబు చెప్పారు శ్రీయుతులు నాగేశ్వరరావు, ఎన్ బి రంగారావు, కేలంగి వెంకట్రామయ్య, ఎవి సుబ్బారావు, సుబ్బుడి వెంకటేశ్వరరావు, వంగర వెంకటసుబ్బయ్య, శ్రీమతులు అంజలీదేవి, సంధ్య, అంగముత్తు వెంకటలైన నటీనటులు, కళులు సదాశివబ్రహ్మం, ఆంధ్ర, కొమరాజు గారలు, సాంకేతిక నిపుణులు శ్రీ టి వి శర్మ, బి ఎ. శర్మ, జాలి, అసిస్టెంటు డైరెక్టరు కటుంబరావు, ఎడిటరు మార్తాండ్ వెంకటలక్ష్మణరావు పాల్గొన్నారు

సినిమా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెల్పారు శ్రీయుతులు ఎన్ బి రంగారావు, సుబ్బుడి, వంగర, కేలంగి, ఆంధ్ర, ప్రభృతులు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పారు

మిస్టర్ కె అర్జున్‌గారు సన్మానపత్రాలు సమర్పించారు

నవయుగ ఫిలింసు తరఫున కాశ్రీగడ్డ సర్వయ్య కృతజ్ఞతందనలతో సభ ముగిసింది

సాయంత్రం చెంచులక్ష్మి నిర్మాతలు, నటీనటులు గౌరవ నవయుగ ఫిలిమ్స్ వారు నగరంలోని బెజవాడ టాకీస్ థియేటరులో అల్పాహార విందు జరిపారు

విజయవాడ పోలిటెక్నిక్

విజయవాడ, ఉద్యోగులకు ఎన్ పి పోలిటెక్నిక్ సం విజయవాడ చదువుకునే నిమిత్తం పూర్తి కున్నట్లుగా నిర్మించిన కొత్త పారిశ్రామిక కేంద్ర శిక్షణాలయం సభలో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ కార్మికుల శాఖ డైరెక్టరు శ్రీ అనిల్ కే వెల్లడించారు

ఐరాసలో అమెరికా నైతిక ప్రాభవానికి తిలోదకాలు

—న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్యాఖ్య

న్యూయార్క్, జూలై 20

ఉద్వేగాన్ని తొలగుతున్న అరబ్ ప్రపంచపు జ్ఞప్తికనోద్యమాన్ని అణచడంలో అమెరికా చాలా జాగ్రత్తగా పనిచేస్తూ పరిస్థితులు మారేస్తూ వెనకకు తగ్గుతూ ఇరాక్ విప్లవం తరువాత ఇరాక్ విప్లవం తరువాత ఇరాక్ విప్లవం తరువాత

రేడియో

గురువారం జూలై 24

విజయవాడ

ఉదయం 6-35 ప్రసార తరంగము; 7-15 వరకు లిక్ త్రయము (హైదరాబాద్ నుండి రిలే), మధ్యాహ్నం 1-0 మహిళా మండలి (మద్రాసునుండి రిలే); 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 2-50 వరకు లిక్, 3-0 మా॥ పా॥ విద్యార్థులకు, సాయంత్రము 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? పూరయ మనుకాయం వ్యవసాయ గోష్ఠి తేనె పరిశ్రమ జాత్రా జాహిన్ మద్రిపెట్టు క్రింద లోకాభిధానాయణం, 7-15 గ్రామస్థులకు మంగళ సంగీత్, 7-30 (హైదరాబాద్ నుండి రిలే); 7-45 రాగం, తానం పల్లవి; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, 10-30 సమాప్తి

హైదరాబాద్

ఉదయం 7-15 వరకు లిక్ త్రయము, మధ్యాహ్నం 2 30ఉ॥ పా॥ విద్యార్థులకు, 3-0 మా॥ పా॥ విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 3-45 పాఠశాలలకు (ఉర్దూ), సాయంత్రం 6-15 గ్రామస్థులకు, 7-15 గ్రామస్థులకు, మంగళ సంగీత్; 7-30 తెలుగు కవుల కావ్యమార్గాలు—నన్నయ కథామార్గం, 7-45 రాగం, తానం, పల్లవి, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10 30 సమాప్తి

మద్రాసు - బి

సాయంత్రం 7-15 వాద్య సంగీతము, మధ్యాహ్నం 12-0 కార్మికులకు, 2-0 మా॥ పా॥ విద్యార్థులకు, 2-50 (విజయవాడ నుండి రిలే), 3-0 మా॥ పా॥ విద్యార్థులకు, సాయంత్రం 6-15 గ్రామస్థులకు, 7-15 గ్రామస్థులకు మంగళ సంగీత్, 7-30 [illegible], 9-30 అఖిలభారత నాటక [illegible], 10 30 సమాప్తి

గుంటూరు డ్రైనేజ్ స్కీంకై ఈఏడేడబ్బు శాంక్షన్ చేయాలి

మంత్రులకు ఉపసంఘసభ్యుల విజ్ఞప్తి

గుంటూరు, జూలై 21

పారిశ్రామిక కేంద్రమూ, పెద్ద పట్టణమూ అయిన గుంటూరులో మురుగునీటి పారుదల సౌకర్యాలు లేనందువల్ల ప్రజారోగ్యం దెబ్బతింటున్నదనీ, అందువల్ల ఈ సంవత్సరమే ఈ పథకానికై కొంత మొత్తాన్ని మంజూరుచేయాలని గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ ఉపసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ ఉపసంఘంవారు ఈనెల 10 వ తేదీ హైదరాబాద్‌కు వెళ్ళి మునిసిపాలిటీ ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి మంత్రులతోను, ఆయా డిపార్టుమెంట్ల ముఖ్యులతోను చర్చించారు

ఉపసంఘంలో శ్రీ యు తు ఆ నడింపల్లి నరసింహారావు (వైర్మన్), కవిపర్తి నాగయ్య (వైస్ వైర్మన్), జొన్నలగడ్డ జోషి, టి జాలయ్య, హనుమయ్య, మహాసా, మస్తాన్ (కౌన్సిలర్లు) గార్లు వున్నారు

గుంటూరు నీటిసరఫరా పథకాన్ని ప్రభుత్వం ¾ గ్రాంటు, ¼ అప్పు పద్ధతిపై మంజూరుచేసింది పథకం దాదాపు పూర్తికావచ్చింది. ఇందులో ఒక భాగంగానే పట్టణంలో నీటి నదుపాయంలేని పేటలకు 13 82 లక్షల రూపాయలు అంచనా ఆమోదింపబడింది. దీని ప్రభుత్వం మంజూరు చేయవలసివుంది. కాని ఈ 13 82 లక్షల రూపాయలు ఎలా తీర్చగలిగేది వివరించమని, మొత్తం పథకాన్నే అప్పుపద్ధతిగానే భావించి తీర్చాలని మునిసిపాలిటీని ప్రభుత్వం కోరింది ఇలా మీమునిసిపాలిటీ భరించలేదని, ¾ గ్రాంటుగాను, ¼ అప్పుగాను ఇవ్వవలసిందిగా ప్రతినిధివర్గ సభ్యులు కోరారు

నీటి పంపులు ఇళ్ళలో వేయించుకోవానికి గాను మునిసిపాలిటీకి ఇవ్వవలసిన విరాళం రూ 250/- నుండి 100 రూపాయలకు తగ్గించాలనీ, అట్లు తగ్గించడం వల్ల కొంతలోనే సుమారు 8000 మరొయిలు వేయించుకుంటారనీ, తద్వారా రెవిన్యూ రూపాయలు, ప్రతిసంవత్సరం రెవిన్యూ రు 5/- పన్ను చొప్పున మరికొంత ధనం రాగల అవకాశాలు వున్నాయనీ తెలియజేశారు అందువల్ల కొంతలోనే ఇళ్ళకు వేయించుకునే కుళాయిలకు విరాళం 100 రూపాయలు చేయాలని కోరారు పూర్తి పథకం అమలులోనికి వచ్చినందున అన్ని పేటలలోను నీటిగొట్టాలు లేకపోతే పూర్తి లాభం పొందజాలదనీ, పట్టణ పరిధిలో పెంచడంవల్ల పారిశ్రామిక ఉపయోగాలకు ఎక్కువనీటి ఇవ్వడంవల్ల మరికొంత ఆదాయం కల్గుతుందనీ వివరించారు

తెనాలి గ్రామింగ్ వద్ద ఒక బ్రిడ్జి నిర్మించడానికి మునిసిపాలిటీ తనకు సంబంధించిన పనులు పూర్తిచేసి వప్పటికీ పని ప్రారంభంచేయకుండా జాగు చేస్తున్నారు అందువల్ల ఈ పని ఈ నెలలోనే ప్రారంభింపజేట్లు హైవేస్‌ను ఆదేశించవలసిందిగా కోరారు

మునిసిపల్ సరిహద్దులు పట్టణం వలె పెరుగుట (ఎక్స్‌టెన్షన్) క్రమబద్ధంగా పట్టణం పెరగడానికి ఆటంకంగావుందని లక్ష రూపాయలకు పైగా ప్రతి సంవత్సరం రెవిన్యూ ఆదాయం కలుగుతుందనీ వగైరా పరిశ్రమలు మునిసిపల్ సరిహద్దులలో లేవనీ, అందువల్ల వారికి నీరు వగైరా పనులు పాయాలు చేయలేకపోతున్నదనీ, కాబట్టి పట్టణ పరిహద్దులు పెంచవలసిన అవసరం వుందనీ వివరించారు

ప్రస్తుతం వున్న బస్సుస్టాండు రాజాగారితోటకు మార్చాలని, రాజాగారి తోటలో నివసిస్తున్న పేదప్రజలకు స్థలాలు చూపించితే రాజాగారి తోటలో కాలుగు ఎకరాల స్థలాన్ని బస్సుస్టాండుకుగాను ఇవ్వడానికి అభ్యంతరం లేదని ఇంతకుపూర్వం ప్రభుత్వం తెలియజేసింది మునిసిపాలిటీ అచట నివసిస్తున్న పేద ప్రజలకు పాతగుంటూరులో అందుబాటులో స్థలంకొని, వైకాకి నివాస స్థలంగా పీర్వరచించి. కాని ప్రభుత్వం అవసరంగా రాజాగారి తోటలో కొంతమంది వ్యాపారులకు కాని ఇళ్ళస్థలాన్ని మునిసిపాలిటీ స్వాధీనం కాకుండా వ్రాయబడింది. 'స్థలాలు నించి వెంటనే ఆ స్థలాన్ని బస్సుస్టాండు ఉపయోగార్థం మునిసిపాలిటీకి స్వాధీనపరచాలని కోరారు

మొదటిఫారం విద్యార్థుల సమస్య

గుంటూరు పట్టణంలో జూన్ నెలలో మొదటిఫారం ప్రవేశపరీక్షకు హాజరై ఉత్తీర్ణులైనవారి సంఖ్య నగర మందలి పాఠశాలలలో చేర్చుకోవడానికి నిర్ణయించబడిన సంఖ్య కంటే అధికం కావడంవల్ల, వారికి ఈ సంవత్సరం వృథాకాకుండా వుండేందుకు, పట్టణమందలి పెద్దల ఆందోళనను దృష్టియందుంచుకొని మునిసిపాలిటీ ఆఫీసుమందుగల రెండు హాయ్యరు ఎలిమెంటరీ పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా వెంటనే మార్చుకూ ఈ సంవత్సరం మొదటి ఫారమునందు రెండు సెక్షనులకు విద్యార్థులను చేర్చుకొనుటకు అనుమతి యివ్వవలసిందిగా కోరారు

పట్టణంలో ముఖ్యంగా కార్మిక పేటలో పెక్కుమందికి గృహనిర్మాణ శేష నత్రాలలో, క్రిక్కిరిసివున్న గదులలో నివసిస్తున్నారు పట్టణమందు, పరిసర ప్రదేశాలలో మార్కెట్లు వున్నాయి. వీటి అగ్రహారాలు నిర్మించుకోవడానికిగాను వారికి ఆ స్థలాలను అమ్ముటకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు

పై విషయాలనుగురించి ఉపసంఘంవారు రాష్ట్ర మంత్రులైన శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీసంజీవయ్య, శ్రీ పట్టాభిరామారావు, శ్రీకళా వెంకటరావు తదితర డిపార్టుమెంటులముఖ్యులతో సంభాషణలు జరిపారు వారందరు ఈ విషయాలను సానుభూతితో విని, అవకాశంవున్నంతవరకు అన్ని సమస్యలు పరిష్కారమయ్యేట్లు చేస్తామని హామీ ఇచ్చారు

నాగార్జున సాగర్ హైస్కూలు స్థితిగతులు

నిజాంపురి, జూలై 20

నాగార్జునసాగర్ ప్రాజెక్టు హైస్కూలులో విద్యార్థులను సిఫార్సులనుబట్టి, బలవంతబడినబట్టి చేర్చుకొన్నారు ఉద్యోగులపిల్లలకు విద్యాస్థాయి లేకపోయినప్పటికీ మొదటి ఫారంలో చేర్చుకొన్నారు. కార్మికుల పిల్లలకు సీట్లు దొరకలేదు విచిత్రం ఏమంటే కొందరి ఉద్యోగుల పిల్లలకు, పరీక్ష పేపర్లు యింటికి పంపి ఇండ్లదగ్గరే వ్రాయించుకొని వచ్చి బడిలో చేర్చుకొన్న ఘటనలు ఉన్నాయి

ఉపాధ్యాయులను కలప్రాతిపదికపైన, సిఫారసుల ప్రాతిపదికపైనే నియమించారు వారి పాదర్శ్యాన్ని, సర్వీసునుబట్టి గాని నియమించలేదు ఈ హైస్కూలు 1957 లోనే ప్రారంభించారు ఆ సంవత్సరం ఎంప్లాయిమెంటులోనున్న అన్న వారికే ప్రాధాన్యత అని ఇక్కడ వ్యాపారులకు వచ్చిన ఉపాధ్యాయుల సరదరిని యిండ్లకు పంపారు ఈ సంవత్సరం ఎంప్లాయిమెంటులో చేరిన ఉపాధ్యాయులు, సర్వీసు బాగా లేనివారు కాబట్టి వారు పనికి రారనిచెప్పి, కొత్తవారిని, ప్రధానోపాధ్యాయుని బంధువులను, స్నేహితులను నియమించారు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజ్ ఆఫీసరు దీనిపై యింతవరకు ఎలాంటి చర్య తీసుకొన్నట్లు లేదు

ఇక ఎలిమెంటరీ విద్యార్థుల పరిస్థితులు మరీ ఘోరంగా వున్నాయి పిల్లల సంఖ్యకు తగినంతమంది ఉపాధ్యాయులు లేరు

ఇచ్చటఉన్న స్కూళ్ళు అన్ని కంట్రోల్ బోర్డుక్రిందకలేవు అందువల్ల పిల్లలకు సర్టిఫికెట్లు ఇచ్చే అధికారం ఆ ఉపాధ్యాయులకులేకుండా పోయింది. పిల్లలు హైస్కూలులో చేరాలంటే వీలులేకుండా పోతున్నది

విశాఖజిల్లా సర్వీసట్టం తాలూకా కృష్ణదేవిపేటలో ఈ నెల 14 వ తేదీ రాత్రి నటరాజ నాట్యమండలివారిచే "హరిజన" అనుగానాటకం ప్రదర్శించబడింది

ఇల్లెందు తాలూకాలో చెర్వుల రిపేరు

ఇల్లెందు, జూలై 18

ఇల్లెందు తాలూకా రైతుసంఘం ఇలా ప్రకటిస్తోంది

రాజకీయాలకు అతీతమైనదిగా తయారయిన యెర్రశాలకు, గార్ల చెఱువు, మరమ్మత్తులు తీసుకోకపోవడం వల్ల అవస్థలోనున్నవి ఈ చెరువు కూడ యిన నక్కలకూడువద్ద బండిచక్ర మంతరంగ్రామానికి పడమరవైపు నీరు ప్రవహించుచున్నది. రైతాంగం వరికట్టలు అడ్డు వేసి తాత్కాలిక నీటిప్రవాహమును నిరోధించగలిగారు ఏ మాత్రం వర్షంతగిలినా ఒక్కచుక్క మిగలకుండ నీరు వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

అప్పసముద్రం చెర్వు మరొక పెద్ద చెర్వు ఈ చెరువుకు కంట్రాక్టు మైనంపాటి హనుమంతరెడ్డి కివ్వటం జరిగింది చెరువుగట్టు రక్షణకై ఉన్న మన్నుతూ, ఉన్న గోడను పగులగొట్టి ఆరాళ్ళను తూములకు ఉపయోగించారు. మిగిలిన రాళ్ళను కట్టకు నట్టి అదుపులో అమర్చాడు. దీని మాత్రం కొద్దిపాటి వర్షంతగిలినా కట్టతూము కొట్టుకొని పోయే ప్రమాదం నీర్పడింది

మెదక్ జిల్లాలో బేదఖళ్లకు నిరసన

సిద్దిపేట, జూలై 18

మెదక్ జిల్లాలోతాలూకాలను రెట్టింపు చేసి, చాలాకాలంగా భూమి లేని పేదలు సాగుచేస్తున్న భూములనుండి వారిని బేదఖల్ చేయడానికి పూనుకోవడం అన్యాయమని ఖండిస్తూ మెదక్ జిల్లా కమ్యూనిస్టుకమిటీ తీర్మానించింది

మెదక్ జిల్లా కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఈ నెల 15, 16 తేదీల్లో నర్సాపురం తాలూకా కాడిపల్లిలో అరుట్ల రాంచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది

రాష్ట్రపార్టీ కార్యవర్గసభ్యులు శ్రీ కమ్మరెడ్డి సత్యనారాయణగారు అమృతసర్ కాంగ్రెసు తీర్మానాలను, ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ సురవారెడ్డి జిల్లాపార్టీ ఆర్థిక పరిస్థితులను గూర్చి రిపోర్టు యిచ్చారు

రాష్ట్రకమిటీ 5 లక్షల పార్టీ నిధి సమకూర్చవలసి యిచ్చిన పిలుపు నందుకొని జిల్లాలో 1958 మే మాసాంతం వరకు రు. 5518 వసూలుచేశారని, ఇతర వసూలు ఒత్తిడివల్ల వసూళ్ళ కార్యక్రమం మేమాసంలో ఆపివేశారని తెలియజేశారు

సెప్టెంబరు మొదటివారంలో తాలూకా పార్టీ మహాసభలు, సెప్టెంబరు 20, 21, 22 తేదీలలో జిల్లాపార్టీ మహాసభ జరపాలనీ, అక్టోబరు 5 నుండి 15 వరకు పార్టీ కార్యకర్తలకు రాజకీయ తరగతులు నడపాలని నిర్ణయించారు

పార్టీనుండి మానుకోటకౌన్సిలర్ల బహిష్కరణ

మానుకోట, జూలై 18

కమ్యూనిస్టుపార్టీ టికెట్‌పై మానుకోట మున్సిపల్ కౌన్సిల్ కమిటీకి ఎన్నికయిన శ్రీ సత్యనారాయణ, ఆకెంపుల వీరయ్య, మాస్యాల వీరయ్య వీరు ముగ్గురు ఎనుగు సభ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గంగారాంకు ఓటు చేయకుండా, డబ్బు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేసినందువల్ల వీరిని కమ్యూనిస్టు పార్టీ నుండి బహిష్కరిస్తూ పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం నేడు తీర్మానించింది ఈ సమావేశానికి వరంగల్లుజిల్లా సెక్రటేరియట్ సభ్యులు శ్రీ గల సత్యనారాయణ హాజరయ్యారు

సెప్టెంబరు మొదటి వారంలో పట్టణ పార్టీ మహాసభను జరపాలని నిర్ణయించారు

తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘం

గొల్లప్రోలు, జూలై 20

తూర్పు గోదావరిజిల్లా రైతు సంఘం ప్రకటిస్తోంది. శ్రీ కె రామారావు అధ్యక్షతన సమావేశానికి అధ్యక్షత వహించారు.

కొండయ్యవలసలో 157 ఇండ్లు దగ్ధం

రు. 50 వేల ఆస్తినష్టం; ఒక స్త్రీ మరణం

పేకపాక్రుని పాలెం, జూలై 20

విశాఖపట్నం తాలూకా కొండయ్యవలస గ్రామం ఈ నెల 17 వ తేదీన అగ్నిప్రమాదానికి గురి అయింది మొదట ఇండ్లు మినహా గ్రామమంతా కాలిపోయింది ఈ గ్రామంలోని ఇండ్ల సంఖ్య 160 గంటా చిన్నమ్మ అనే స్త్రీ అగ్ని ప్రమాదంలో చిక్కి చనిపోయింది గోవాడ అప్పయ్యమ్మ అనే మరో స్త్రీ ప్రమాదం నుండి బయటపడి విశాఖపట్నం పెద్దాసుపత్రిలో చేర్చబడింది

రెండు గడ్డివుప్పలు, ఒక బండి, రెండు పైకి కుప్పలు అయిదు పుట్టలు ధాన్యం, వంట పాత్రలు వస్త్రాలు కాలిపోయినవి. దొర పాండియన్, శంకరలింగ పాండియన్ అను ఇద్దరు వాటిదార వ్యాపారస్తుల కాలూకు కొన్నిచరదల స్టాకు కూడ కాలిపోయింది సుమారు 50 వేల రూపాయల విలువకల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేస్తున్నారు

అగ్నిబాధితులకు, ముఖ్యంగా ప్రమాదంలో చిక్కుకొన్న వారికి కావలసిన సహాయం చేయడంలోను, పైరు సర్వేసువారిని రప్పించడంలోను రణితి బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ రమణరావుగారు తోడ్పడ్డారు

వర్షాలు లేవు, పైగా పంటల "ఉధృతి తగ్గడం కారణంవల్ల రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు వర్షాలు పడకపోవడం ఇప్పుడే ప్రారంభమైంది కాలిపోయిన పూరి, మిద్దె యిండ్లు కూలిపోయే పరిస్థితి లేర్పడ్డాయి

మౌల్వీహారూం రషీదు సాబ్ మృతికి సంతాపం

సిద్దిపేట, జూలై 17

సిద్దిపేటతాలూకా ప్రజల ప్రియతమ నాయకులు, సిద్దిపేట రైతు సంఘ అధ్యక్షులు, స్థానిక వ్యాపారి అయినటువంటి మౌల్వీహారూం రషీదుసాబ్ దీర్ఘకాలవ్యాధి పీడితులై ఈనెల 13వ మృతిచెందారు వారు పేద ప్రజలకు అపారమైన సేవ చేశారు రజాకారుల కాలంలో హిందు, ముస్లిం ఐక్యతకు తీవ్రకృషి చేశారు కంట్రోళ్లకాలంలో పేదప్రజలకు తిండిగింజలు సప్లయి చేశారు ప్రతి అభ్యుదయ ఉద్యమంలో పాల్గొని స్థానికంగా అభ్యుదయ శక్తుల కలయికకు తీవ్రకృషి చేశారు గత పదిహేను సంవత్సరాలనుండి స్థానిక పురపాలక సంఘ సభ్యులుగా వుంటున్నారు తన తుదిశ్వాసల్లో కూడా ఆరోగ్యం పూర్తిగా లోపించి వుండికూడా హైదరాబాదు హాస్పిటల్ నుండి వచ్చి ఎనుగ సభ ఎన్నికలలో కమ్యూనిస్టుఅభ్యర్థి విజయంకొరకు పాటుపడ్డారు పేద అశాలమరణానికి జిల్లా కమ్యూనిస్టు కమిటీ, జిల్లారైతుసంఘం, తాలూకా కమ్యూనిస్టుకమిటీ, తాలూకా రైతు సంఘం వారి కుటుంబానికి సంతాప సానుభూతులు తెలియజేశాయి

'తెలుగు-కన్నడములకు ఏకలిపి అవసరం'

హిందూపురం సభ తీర్మానం

హిందూపురం, జూలై 20

"తెలుగు-కన్నడ భాషలకు ఏకలిపి సాధ్యమూ, సులభమూ కూడా ఈ రెండు భాషలకూ ఒకేలిపిని రూపొందించడానికి రెండు భాషల విషయజ్ఞులు కలిసిన ఒక సంఘాన్ని త్వరలో నియమించాలి" అని హిందూపురం కర్ణాటకసంఘ యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు శ్రీ హెచ్ గోపాలరావు గారు అధ్యక్షత వహించారు

ఈ విషయమై జరిగిన చర్చలో శ్రీ కల్లూరు సుబ్బారావు (ఎం ఎల్ ఏ) తాలూకా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ జి ఎస్ సూర్యనారాయణ, తెలుగుపండితులు శ్రీ ఎం రామారావు, కారాకా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలికతన శ్రీ టి. సుబ్బయ్య, పట్టణ కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ పి చంద్రశాస్త్రయ్య, బాబ్జీరావు ఆచార్ శాస్త్రి, శ్రీ పి కాశీనాథ హిర్లె ప్రభృతులు పాల్గొన్నారు

కాంగ్రెస్ తగవులపై సమాచారశాఖ ప్రకటన

హైదరాబాదు, జూలై 17

జూలై 11 వ తేదీన విశాలాంధ్ర పత్రికలో "కాంగ్రెస్‌లో తగవులు - మంత్రి హెచ్చరిక" అను శీర్షికగల వార్త పూర్తిగా అబద్ధమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు బ్రాస్తున్నారు కరీంనగర్ జిల్లాలో జూలై 1 వ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీ అనగాని భగవంతరావు గారు కాంగ్రెసు సంస్థలో శక్తిగల తగవులను గూర్చి కార్యకర్తలను హెచ్చరించారని ఆ వార్తసారాంశం

రాజధానిలో యువజనోత్సవాలు

హైదరాబాద్, జూలై 21

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ భారత సేవక్ సమాజ్‌వారు హైదరాబాద్‌లో యువజనోత్సవాలు ఏర్పాటు చేస్తున్నారు ఇవి, ఆగస్టు 14, 15, 16 తేదీలలో జరుగుతాయి ఈ సందర్భంలో వాలీబాల్, బాడ్మింటన్ మొదలగు ఆటల పోటీలూ, సంగీతం, వ్యాసరచన మొదలగు పోటీలు ఉంటాయి పోటీలో పాల్గొనగోరువారు ప్రవేశరుసుములతోపాటు, ఈనెల 30 వ తేదీలోపల దరఖాస్తులు పంపుకోవాలి

చిలుకలూరు వాగుకు బ్రిడ్జి

చిలుకలూరు, జూలై 18

చిలుకలూరులోని రెండు పేటల మధ్యగల వాగుపై బ్రిడ్జి కట్టించి పేరిలోని ప్రజలు నిరపాయంగా తిరిగేందుకు కార్యక్రమం కల్పించాలని ప్రజలు అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిని పెడుతున్నదని విమర్శిస్తూ ఇటీవల ఇక్కడ జరిగిన గ్రామ రైతుసంఘ సమావేశంలో తీర్మానం చేశారు.

చిలుకూరు కల్లుగీత పారిశ్రామికుల సమావేశం

చిలుకూరు, జూలై 22

నల్లగొండజిల్లా గీత పారిశ్రామిక సంఘం కార్యదర్శి శ్రీ బూర గోపాలంగారి అధ్యక్షతన ఈనెల 13 వ తేదీన చిలుకూరులో కల్లుగీత పారిశ్రామికుల సమావేశం జరిగింది

గీత పారిశ్రామికుల సమస్యలను గురించి, ప్రభుత్వ విధానాన్ని గురించి సమావేశంలో శ్రీ గండెల పుల్లయ్యగారు, బూర గోపాలంగారు వివరించారు

తదనంతరం, యివివరకు సహకార సంఘాలుగా రిజిస్టరు చేయబడిన చిలుకూరు, సూర్యాపేట, నకిరేకల్లు, నారాయణపురం గీతసహకార సంఘాలకే ప్రభుత్వం మామిలా లిక్కాలనీ, హక్కాజు పద్ధతి పూర్తిగా రద్దు గావించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు

పర్వత ప్రాంతాలలో ఓషధుల పరిశీలన

గుంటూరు, జూలై 19

పర్వతప్రాంతాలలో లభించే ఓషధులను గుర్తించి, వాటి గుణగణాలను పర్యవేక్షించి నిర్ణయించే కార్యక్రమాన్ని కొండపేటనందు మూడు రోజులు అమలుజరపాలని గుంటూరు జిల్లా ఆయుర్వేద మండలివారు నిర్ణయించారు శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

ఏజెంటునందలి గ్రామ వైద్య శిక్షణ కేంద్రం గ్రామవైద్యులకుగాక వైద్యేతరులకు ప్రవేశంఇస్తున్నందున, ఆయుర్వేదశాలలో పీరికి లభించగల వైద్య విద్యాసం స్వల్పాతిస్వల్పం కావున, యీ కేంద్రవ్యవస్థను రద్దుచేసి ఆయుర్వేద కళాశాలను ప్రోత్సహించవలెనని శాస్త్రీప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

లేఖలు

విజయవాడ స్టేషన్ వద్ద జేబుదొంగలు

మహాశయా,

విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఇరువైపుల వుండే బుకింగ్ ఆఫీసులు, రైల్వే బ్రిడ్జి ఆవరణలలో 40 మందికి పైగా జేబుదొంగలు వుంటున్నారు వీరు తిరుపతి మొదలగు పుణ్యతీర్థాలకు వెళ్ళే యాత్రికులను పట్టపగలే దోచుకొంటున్నారు అడవారి మెడలోని వస్తువులను కత్తిరిస్తున్నారు ఇవేవి దొరకపడకపోతే కిలాడీ చేసి మాయ బంగారం అమ్ముతున్నారు

ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల నుండి విజయవాడ మీదుగావెళ్ళి తిరుపతి మొదలగుచోట్ల తీర్చుకొని ఇక్కడ దిగుతారు ఇక్కడ కనకదుర్గను సేవించి, కృష్ణానదిలో స్నానాలుచేసి వెళ్ళుతారు ఈ సందర్భంలో యాత్రికులు విజయవాడలో కొంతకాలం మకాంవేస్తారు

యాత్రికులు స్టేషన్, దిగేదగక ముందే జేబుదొంగల మాయలలో పడిపోవడంవల్ల రైల్వే అధికారులు ఈ విషయమై గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

ఎం చంద్రశేఖర్, కొత్తపేట

అధికారుల జాప్యం

మహాశయా,

మా నిజామాబాదు జిల్లాలోని ప్రభుత్వపు కార్యాలయాలకు ప్రజలుగా గాని, ప్రజాసంఘాలు గాని దరఖాస్తులు పంపుకొన్న రెండేళ్ళు సంవత్సరాలు గడచినా దరఖాస్తులను విచారించి అవునో కాదనో జవాబు ఇవ్వడం లేదు అయా డిపార్టుమెంటులలోని బాధ్యత గల ఆఫీసర్లు ప్రజల దరఖాస్తులు విచారించి వెంటనే తగు చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు నిర్దేశకాలంలో జవాబు పంపించే సాంప్రదాయాన్ని పాటించేలాగున ఉత్తర్వు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

వేమూరి కాలయ్య, కార్యదర్శి, బోధన్ తాలూకా రైతుసంఘం

శుభలేఖా పెన్ సంతృప్తి నిచ్చును

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
పెన్ మెన్స్ ఇండస్ట్రియల్ సర్వీసెస్,
కాండీల్లి బొంబాయి 8 యస్ డి లోకల్ సేల్స్:
12 షామ్‌సేదేవి బొంబాయి

చీకటిలో మీ సహవాసి



మీ బేటరీ లైటు
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్టెలా బేటరీ వుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎక్కువ
ప్రకాశవంతమైన వెలుగునిచ్చును

ఎస్టెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

హ్యూమ్ పైపులు
ప్రతి అవసరమునకు



1 రైల్వేరోడ్డు కల్వర్టులు డ్రయినేజి, ఇరిగేషన్ వాటర్‌వర్క్సులు మెయిన్‌టెనెన్సుకు హ్యూమ్‌పైపులు ఉత్తమమైనవి
2 హ్యూమ్ పైపులలో హ్యూమోజీనస్ పైపులు ఉత్తమమైనవి అవి శీతలమూ గానూ బలమూగానూ ఉండుటకు విద్యుచ్ఛక్తితో వెల్డింగ్ చేయబడిన ఉక్కు ఫ్రేముతో తక్కువవీడు ఉపయోగించిన వైబ్రేటెడ్ కాంక్రీటు ఉపయోగించబడినవి
3 'ప్రెస్‌స్ట్రెస్డ్' కాంక్రీటు పైపులు పెద్ద ఒత్తిడికి పైపు తట్టుకోగలంతి చవకైనవి
4 400' అంతకుమించిన పెద్దపైపుల్సు అవసరమైన వాటర్‌వర్క్సుకు ఉక్కు పైపులు అత్యుత్తమమైనవి

ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ, లిమిటెడ్.
H O కన్స్ట్రక్షన్ హౌస్, కింగ్స్‌వే ఎక్స్‌టెన్షన్ బొంబాయి 1
విజయవాడ ఫ్యాక్టరీ కానూరప్పాడు P O కృష్ణాజిల్లా

"శాంతిసేన"

"శాంతిసేన" అనే పేరుతో ఒక కులంలేని సంస్థను నిర్మించడానికి ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

విశాఖలోని మూడో ఇరాక్ ప్రతినిధి సులహాకార్లు కూడా కొత్త ప్రభుత్వం పైపు చేరిపోయారు



అన్నే నాగయ్యగారి కుమార్తె కుమారి అన్నే సరోజిని బి ఏ బి యల్ ధైర్యముతో మృత్యువుతో పోరాడి 20-7-58 ఉదయంగం 10 30 లకు బంధుమిత్రులను దుఃఖాబ్ధిలో ముంచి శాశ్వత శాంతి నొందినది పెద్దకర్మ 26 7 58 తేదీన శ్రీ ఎడికిటి నారాయణమూర్తి ఇంటివద్ద (శివరావు వీధి తూర్పుచివర సత్యనారాయణపురం విజయవాడ) జరుగును

మెండరు నోటీసు

గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలనుండి కేరళరాష్ట్రమునకు ఎగుమతి అగు 50,000 టన్నుల బియ్యము రవాణాను తనిఖీచేయుటకు సీ ఆర్ కేయ ఐ డి న మెండర్లుకోరబడుచున్నవి 4 8 1958 తేదీ సాయంత్రం 8 గంటలవరకు ఈ క్రింద సంతకము చేసినవారిచే మెండర్లు స్వీకరింపబడును వివరములకు ఆఫీసుపని వ్రాయండి

టి కె రామన్,
స్టేట్ లైన్ ఆఫీసర్,
కేరళ ప్రభుత్వము, తాడేపల్లిగూడెం

ఢిల్లీలోని ఇరాకీ రాయబారి కార్యాలయం

నూతన ప్రభుత్వం పట్ల విధేయత

న్యూఢిల్లీ, జూలై 21

ఢిల్లీలోని ఇరాకీ రాయబార కార్యాలయోద్యోగులందరు రాయబారితో కలసి నూతన ప్రభుత్వం పట్ల విధేయత ప్రకటించారు ఇరాక్ జోర్డాన్ ఫెడరేషన్ జండాను దింపి వేసి ఇరాక్ జండాను, రాయబార కార్యాలయంపై ప్రతిష్ఠించుకున్నారు పశ్చిమాసియా రాజ్యాల సభ్యులను ఆ రాజ్యాలే పరిష్కరించుకోగలవనీ, నూతన అరబ్ జాతీయ భావాన్ని పశ్చిమరాజ్యాలు గుర్తించడం మంచిదనీ రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు (ఐ పి ఎ)

లండన్‌లో

లండన్, జూలై 20

లండన్‌లోని ఇరాక్ రాయబార కార్యాలయంలోని ఇద్దరుతప్ప మిగిలిన ఉద్యోగులంతా నూతనప్రభుత్వం పట్ల విధేయత ప్రకటించారు

కృష్ణానదికి వరద

విజయవాడ, జూలై 21

కృష్ణానదిలో వరద కొంత తరుగు తగ్గుముఖం పట్టింది. నేటిరాత్రి 7 గంటలప్పుడు ఆనకట్టవద్ద నదీ ప్రవాహం 14 9 అడుగులు వున్నది. కర్నూలులో 18 18అడుగులవున్నది

అమెరికా సమాధానంపై అట్లాంటిక్ కూటమి పరిశీలన

వాషింగ్టన్, జూలై 21

పశ్చిమాసియా పరిస్థితిని చర్చించడానికి తక్షణమే శిఖరాగ్రసమావేశంజరపాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పంపిన లేఖకు అధ్యక్షుడు ఐసన్‌హోవర్ తిరుగుజాబు పూర్తి చేశారని, ఆ లేఖను నేడు పారిస్‌లో సమావేశ మవుతున్న ఉత్తర అట్లాంటిక్ కూటమివారు పరిశీలిస్తారని ఇక్కడ తెలియవచ్చింది

అంట్లాంటిక్ కూటమి కార్యనిర్వాహక సంఘం ఈ జాబును పరిశీలించిన పిమ్మట, నేటి రాత్రికే దానిని మాస్కోకు పంపుతారని యిక్కడి దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు ఐక్ జాబునుకేవు మంగళవారంనాడు ప్రకటిస్తారని కూడా తెలుస్తుంది అయితే, ఈ జాబును మాస్కోకు ఎప్పుడు పంపించేదీ చెప్పడానికి మాత్రం, ప్రభుత్వ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ నిరాకరించారు

గతరాత్రి వైట్‌హౌస్‌లో రెండున్నర గంటలపాటు సాగిన ఉన్నతాధికార సమావేశంలో అమెరికా ఈ జవాబును తయారుచేసింది

సోవియట్ ప్రధానికి ఐక్ వ్రాసిన జవాబు విషయమై అమెరికా అధికారులు అధికార పూర్వకమైన వ్యాఖ్యానాలేమి చేయలేదని తెలుస్తోంది

ఎంత సేపటికీ వారు చెప్పేదల్లా - కృశ్చేవ్ ప్రతిపాదించిన విధంగా జెనీవాలో మంగళవారంనాడు శిఖరాగ్ర సమావేశం జరుగదని మాత్రమే

ఉత్తర అట్లాంటిక్ కూటమి సమావేశం

పారిస్, జూలై 21

పశ్చిమాసియా సంక్షోభాన్ని గూర్చి చర్చించేందుకు తక్షణమే శిఖరాగ్ర సమావేశం జరగాలన్న సోవియట్ విజ్ఞప్తులపట్ల పశ్చిమదేశాల దృక్పథాన్ని గూర్చి పరిశీలించేనిమిత్తం నేడు ఉత్తర అంట్లాంటిక్ కూటమి సమావేశమైంది

కూటమిలోని 15 సభ్యదేశాలూ సమావేశానికి హాజరైనాయి ఇలా సమావేశం గావడం ఈ వారంలో యిది నాల్గవసారి

పాక్‌ప్రధానితో చైనా రాయబారి భేటీ

కరాచీ, జూలై 20

పాకిస్తాన్‌లోని చైనా రాయబారి కెంగ్ పియావో నేడు ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్‌ను కలుసుకొని, పశ్చిమాసియాలో ఆంగ్లో అమెరికన్ సైనికజోక్యంపై చైనాప్రజల, చైనా ప్రభుత్వ అభిప్రాయాలను నివేదించినట్లు నేడిక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది ఇరాక్‌విప్లవం అక్కడిప్రజల జాతీయ స్వాతంత్ర్యాభిలాషను ప్రతిబింబించిందనీ, సైనిక చర్యలకు ఒడిగట్టడంద్వారా బ్రిటన్, అమెరికాలు తీవ్రపరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయనికూడా చైనా రాయబారి చెప్పినట్లు తెలుస్తోంది

చైనా రాయబారి పాక్ ప్రధాని నూన్‌తో 40 నిమిషాలపాటు సంభాషించారు

ఈజిప్ట్ విమానంపై అమెరికా కాల్పులు

బీరుట్ విమానాశ్రయంలో

బీరుట్, జూలై 21

బీరుట్ విమానాశ్రయంలో నిన్న ఈజిప్ట్ విమాన రవాణాకు చెందిన ఒక విమానం దిగుతూండగా అమెరికా సైనికులు కాల్పులు సాగించారని ఈజిప్ట్ అధికారుల అపకీర్తి తెలిపారు కాల్పులు సాగించిందీ మాము కాదనీ, తమ విమానాలమీద కాల్పులు జరిపిన విప్లవసైనికులే ఈ కాల్పులు కూడా జరిపి ఉండవచ్చునని ఒక అమెరికా సైనిక ప్రతినిధి నేడు ప్రకటించారు

లెబనాన్‌లో అమెరికా కరపత్రాలు

బీరుట్, జూలై 21

'మీ స్వాతంత్ర్య రక్షణకోసమే మా సేనలు దిగాయి' అని లెబనాన్ అంతటా పదిలక్షల కరపత్రాలను అమెరికా విమానాలు పంచిపెట్టాయి

కమ్యూనిస్టు 'బూచి' మాకు లేనేలేదు

ఇరాక్ నూతన ప్రతినిధి వివరణ

న్యూయార్క్, జూలై 21

కమ్యూనిస్టు పెనుభూతం ఇప్పుడు మాకేమీ కన్పట్టడం లేదు అందుచేత దాన్ని నిరోధించే చర్యలుకూడా అవసరంలేదు, అని బగదాదులోఇరాక్ నూతన ప్రభుత్వ ప్రతినిధి హామీద్ జబాద్ నేడిక్కడ పత్రికా విశేషకులకు చెప్పారు అయినప్పటికీ బాగ్దాద్ సంధి మరకులకు సెరవేర్పకలసిన బాధ్యతలను ఇరాక్ ప్రభుత్వం కదిలిపోయదని అన్నారు సంవత్సరం నోటీసులో ఎవరైనా సరే ఈ సంధిలోంచి విడిపోవచ్చు నన్నారు

తిరుగుబాటుదార్ల స్థావరం స్వాధీనం

ఇండొనేషియా సైన్యాధికార్ల ప్రకటన

జకార్తా, జూలై 21

తిరుగుబాటు దార్ల బలమైన స్థావరం టొంటూనో తమ స్వాధీనమైందని ఇండొనేషియా సైన్యాధికారులు నేడు ప్రకటించారు టొంటూనో ఉత్తర సెలెబెస్‌లో ఉంది తీవ్రపోరాటం అనంతరం తిరుగుబాటుదార్లు పలాయనం చిత్తగించారు కేంద్ర సెలెబెస్‌లో కొందరు గెరిల్లాలు ఉత్తరసెలెబెస్‌లో మరికొంతమంది తప్పితే తిరుగుబాటుదార్లు ఇంకెక్కడాలేరు.

రోంలోని ఇరాక్ రాయబార కార్యాలయం నిబ్బందంతా కొత్త ప్రభుత్వంపట్ల విధేయతప్రకటించింది

భారతదేశానికి ఇరాక్ నూతన ప్రభుత్వ వర్తమానం

గుర్తింపు సమస్యపై

న్యూఢిల్లీ, జూలై 21

ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరుతూ అక్కడినుండి నేడు లాంఛనప్రాయంగా భారతదేశానికి వర్తమానం అందింది

ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని గుర్తిస్తూ భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేయనున్నది

శిఖరాగ్రసమావేశంపై మాక్మిలన్ ఆలోచన

లండన్, జూలై 21

పశ్చిమాసియా పరిస్థితి గురించి అగ్రరాజ్యాధిపతుల సమావేశం ఏవిధంగా సుసాధ్యమో జరూరుగా యోచిస్తున్నట్లు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు ప్రకటించారు

బ్రిటిష్ పార్లమెంటులో మాట్లాడుతూ మాక్మిలన్ ఇలా అన్నారు "ఇరాక్‌లో శిఖరాగ్ర సమావేశం జరగాలంటూ కృశ్చేవ్ పంపిన లేఖ అతిశయమైన ఆలోచనలతో కూడుకొని ఉన్నది సత్వరాన ఈ ఆలోచనలను అంగీకరిస్తారని నేను అనుకోవడం లేదు"

అంతట ప్రతిపక్ష నాయకుడు హ్యూగైట్స్కిత్ మాట్లాడుతూ "శిఖరాగ్ర సమావేశం సాధ్యమైనంత త్వరలో జరుగుతుందనే బ్రిటన్‌లోని అధికసంఖ్యాక ప్రజలు ఆశిస్తున్నారు కృశ్చేవ్ లేఖకు ప్రధాని చేసిన సమాధానం యిక్కడ అర్థమవుతున్నట్లో కాస్త తెలియజేస్తారా?

మాక్మిలన్: లేఖకు ప్రకటన తెలుపడమన్నది ఈ విషయమై బ్రిటన్, అమెరికాల మధ్య ఎట్టి భేదాభిప్రాయమూ లేదు"

సోవియటు ప్రతిపాదనను గూర్చి ప్రధాని మాక్మిలన్ చేసిన ప్రకటనలో యింకా యిలా వుంది

"అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, భారతదేశం, సోవియటు యూనియన్‌లతోను, బ్రాస్ కార్యదర్శి, డాగ్ హమర్‌షోల్డ్ మంగళవారంనాడు చెప్పినట్లు శిఖరాగ్ర చర్చలు జరగాలని కృశ్చేవ్ కూడాంటారు అయితే ఆయన లేఖలో ఆలోచనలన్నీ వున్నాయి సత్వరాన వీటిలో ఏతీర్థ విస్తారని నేను అనుకోవడంలేదు

"ఏది ఏమైనప్పటికీ గత వారం నేను ప్రకటించినట్లు, మనమెదుర్కొంటున్న విపత్కర సమస్యల్ని పరిష్కరించడానికి అగ్రరాజ్యాధిపతుల సమావేశం జరగాలని నా నమ్మకం నాకు అదుర్దాగావుంది"

"శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయడానికి తగు సన్నాహాలను గూర్చి మన మిత్రులతో బ్రిటిష్ ప్రభుత్వం అత్యవసరంగా సమాలోచనలు జరుపుతోంది అలాగే తటస్థ రాజ్యాల్తు ప్రభుత్వాలతో కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు సత్వరమే సంప్రదింపులు జరుపుతోంది"

కృశ్చేవ్ లేఖకు తటస్థ రాజ్యాలు పంపిన జవాబులతో కూడా ఏతీర్థం చడంసాధ్యం కాదని కూడా బ్రిటిష్ ప్రధాని తెలియజేశారు

బ్రిటన్, అమెరికాల సైనిక జోక్యం

లేబరుపార్టీ "తిరుగుబాటు ముఠా" తీవ్ర నిరసన

లండన్, జూలై 20

బ్రిటిష్ లేబరుపార్టీలోని తెగవారు ఈ రాత్రి సమావేశమై, పశ్చిమాసియాలో అమెరికా, బ్రిటన్‌ల సైనిక జోక్యానికి తమ తీవ్ర నిరసనను తెలియజేశారు

కొత్తగా ఏర్పడ్డ ఇరాక్ రిపబ్లిక్‌ను గుర్తించాలని, శిఖరాగ్ర సమావేశానికి రష్యా పంపిన ఆహ్వానాన్ని అంగీకరించాలని వారాంతీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు

పశ్చిమాసియా నుండి బ్రిటిష్, అమెరికా సేనల్ని ఉపసంహరించడానికి కార్మికవర్గం ఉద్యమం చేపడుతుందని కూడా తెగవారు విజ్ఞప్తి చేశారు

భారత ప్రజాభిప్రాయం అమెరికాను అడ్డగలదు'

హైద్రాబాద్ బహిరంగసభలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగం

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, జూలై 21

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిగేముందు భారత సైన్యాలుండరాదన్న అమెరికా, లెబనాన్‌లో ఎన్నికలు జరగనుండగా తన సైన్యాలను ఎందుకు దింపింది? అని శ్రీ రాజగోపాలాచారి నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు

ఐరాస గనుక తక్షణం తగు చర్య తీసుకోకపోతే పశ్చిమాసియాలో పరిస్థితి మరింత విషమించి చివరకు ప్రపంచశాంతి భగ్నమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు

ఇంకా ఇలా అన్నారు

"లెబనాన్‌లో అమెరికా సైన్యాలను దింపడానికి ఎట్టి అవసరమూ లేదు మనం తీవ్రఅసమ్మతి తెలియజేయాలి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని అమెరికా నిలేపట్టు జేయాలి

అమెరికా, బ్రిటిష్ ప్రజల మనస్తత్వాలు భిన్నంగా ఉంటాయి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని అమెరికా ప్రజలు దక్షిణ గుర్తిస్తారు ప్రపంచ ప్రజలు తమ విధానాన్ని గర్హిస్తున్నారని వారు గ్రహించితే తమ వైఖరిని వారు మార్చుకుంటారు

ప్రస్తుత పరిస్థితిలో అవసరమైన చర్యలన్నింటిని భారత ప్రభుత్వం తీసుకోవాలి శ్రీ నెహ్రూ ఖచ్చితంగా వ్యవహరించాలి భారత ప్రజలందరు తీవ్రాందోళనపడితే అధిప్రభుత్వానికి, నెహ్రూకు కూడా చాలా అండగా వుంటుంది అమెరికా విధానాన్ని మార్చడంలో భారత ప్రజాభిప్రాయం చాలా ప్రభావంకల్గి వుంటుంది భారతదేశ స్నేహం నిలుపుకోవడమైనా, లెబనాన్‌ను జయించడమైనా ఏదో ఒకటి అమెరికా నిశ్చయించుకోవలసిన్నట్టు చేయగల శక్తులు వుంటాయి"

"శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేయడానికి తగు సన్నాహాలను గూర్చి మన మిత్రులతో బ్రిటిష్ ప్రభుత్వం అత్యవసరంగా సమాలోచనలు జరుపుతోంది అలాగే తటస్థ రాజ్యాల్తు ప్రభుత్వాలతో కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు సత్వరమే సంప్రదింపులు జరుపుతోంది"

కృశ్చేవ్ లేఖకు తటస్థ రాజ్యాలు పంపిన జవాబులతో కూడా ఏతీర్థం చడంసాధ్యం కాదని కూడా బ్రిటిష్ ప్రధాని తెలియజేశారు

అమెరికాలోని వార్తా పత్రికలు లెబనాన్‌లో సైనిక జోక్యం తప్పక తప్పని ఖండించడమేగాక నిరసనయోగ్యం, మూర్ఖత్వం అనికూడా నిరసించాయి తమ ప్రభుత్వం తప్పుదోవ పట్టిందని అక్కడివారు ఆక్షేపించారు భారత ప్రజాభిప్రాయం కూడా అభేదిభంగావుంది

లెబనాన్‌కు పోవడమే తప్ప ఏకైకా ప్రమాదం సంభవించే పరిస్థితి వుంటే అమెరికా చర్యకు అర్థం ఉండేది కాని లెబనాన్‌పై రష్యా ఆధిపత్యం కలిగి వున్నదని అమెరికా భావించుకోవడం ఎందుకు? అది తప్పుకాదా? రష్యా ఏమిచేయడలచుకుంటే తెలియడు గనుక కాదు తన సైన్యాన్ని ముందుగానే లెబనాన్‌లో దింపవలసి వచ్చిందని అమెరికా వాదించవచ్చు ఇంతకంటె హేతు విరుద్ధమైన విషయం మరొకటి ఉండబోదు

లెబనాన్ సమస్య విషయంలో అమెరికా రష్యాలు తలుద్ధానికి దిగాయనుకోండి అప్పుడు ఏమవుతుంది? ఈ రెండుదేశాలు అదృశ్యమైపోవటం తథ్యం ఈ రెండుదేశాలే కాదు ఆ సంఘర్షణలో మనంకూడా అదృశ్యమైపోతాం"

లెబనాన్‌లో భారత ప్రతినిధి

న్యూఢిల్లీ, జూలై 21

విశ్వ ఆరోగ్యపబ్లిక్ భారతరాయబారిగా ఉన్న శ్రీ ఆర్ కె నెహ్రూ లెబనాన్‌లోకూడా తమ ప్రతినిధిగా వ్యవహరించుతారని భారత విదేశాంగశాఖ నేడు ప్రకటించింది

కువాయత్‌లో బ్రిటిష్ సేనలు?

లండన్, జూలై 21

కక్షియా సింధుశాఖ సమీపంలో వున్న చమురు గనుల ప్రాంతం కువాయత్‌లో బ్రిటిష్ సేనలు దిగినట్లు వెలువడిన వార్తలు నిజంకాని బ్రిటిష్ రక్షణశాఖ ప్రతినిధి నేడు తెలియజేశారు

సంపాదకవర్గం: కొడూరి కామేశ్వరరావు (అధ్యక్షులు); రాజధాని రాజగోపాలరావు, పేరూరి బలరామమూర్తి - ఎడిటర్, క్రింద్, కె. పద్మనాభ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరఫున రాజధాని రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2